# ప్రజాపాలన

డిసెంబర్ 29- 2018
శనివారం
పేజీలు:8

## హైదరాబాద్ ప్లస్

హైదరాబాద్,రంగారెడ్డి,నల్లగొండ,మహబూబ్‌నగర్,ఖమ్మం,ఆదిలాబాద్,నిజామాబాద్,కరీంనగర్,మెదక్,వరంగల్, పెద్దపల్లి





## బల్దియా కమిషనర్ ఆకస్మిక తనిఖీలు

**హైదరాబాద్ (ప్రజాపాలన):**నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ పై జీహెచ్ఎంసీ కమీషనర్ ఎం.దానకిషోర్ నేడు ఉదయం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ దాసరి హరిచందనతో కలిసి యూసఫ్ గూడ, కృష్ణానగర్, శ్రీనగర్ కాలనీ, కృష్ణ కాంత్ పార్క్, ఈఎస్ఐ ఆసుపత్రి సర్కిల్, అమీర్‌పేట్‌లలో విస్తృతంగా పర్యటించారు. శ్రీనగర్ కాలనీలో ప్రధాన రహదారి వెంట ఉన్న భవన నిర్మాణ వ్యర్థాలను తొలగించకపోవడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణానగర్‌లో పలు ఇళ్ల నుండి నీటిని వృథాగా వదులుతుండడం గమనించి, రోడ్డు డ్యామేజీకి గురైన వారికి జరిమానా విధించాలని ఆదేశించారు. సిద్ధార్థనగర్ లో రోడ్డుపైనే విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు చేపట్టిన పిల్లర్ నిర్మాణాన్నితొలగించాలని ఆదేశించారు. తమ కాలనీలో వీధి కుక్కల బెడద అధికంగా ఉందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కమీషనర్ ఆదేశించారు. అనంతరం ఎర్రగడ్డ చౌరస్తాలో ఫుట్‌పాత్ పై నిర్మాణ వ్యర్థాలు, గార్బేజ్ పేరుకొని ఉండడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాన రహదారులపై స్వీపింగ్ ను పకడ్బందీగా చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యూసుఫ్ గుడా డిప్యూటీ కమీషనర్ రమేష్, మెడికల్ ఆఫీసర్ రవి తదితరులు ఉన్నారు.

## చైన్ స్నాచింగ్ కేసులో పురోగతి..



**హైదరాబాద్ (ప్రజాపాలన):**నగరంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న చైన్ స్నాచింగ్ కు సంబంధించిన కేసులో పోలీసులు పురోగతి సాధించారు. చైన్ స్నాచింగ్ కోసం నిందితులు ఉపయోగించిన బైక్‌ను పోలీసులు గుర్తించారు. బైక్‌ను మలక్‌పేటలో అద్దెకు తీసుకున్నట్టుగా పోలీసులు గుర్తించారు. మొన్న ఉదయం మలక్‌పేటలో బైక్‌ను అప్పగించి వెళ్లినట్టు పోలీసులు తెలిపారు. నిందితులను పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్టు పోలీసులు వెల్లడించారు.

## సిద్దిపేట జిల్లాలో జరుగుతున్న ప్రగతిని అభినందించిన సీఎంఓ స్మితా సబర్వాల్



సిద్దిపేట బ్యూరో, డిసెంబర్ 28: సిద్దిపేట జిల్లాలో జరుగుతున్న ప్రగతిపై సిఎంఓ స్మితా సబర్వాల్ అధికారులను అభినందించారు. రాష్ట్రంలో జరుగుతున్న పనులపై సిఎంఓ స్మితా సబర్వాల్ శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో దృశ్య రూప సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మీషన్ భగీరథ పథకంలో బాగంగా చేయావలసిన పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. సిద్దిపేట జిల్లాలో జరుగుతున్న పనులపై స్మితా సబర్వాల్ అడిగి తెలుసుకొని ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలిచిన జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. అన్ని అవాసాలకు జనవరి మొదటి వారంలోగా ఎంబి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఎక్కడైతే నీటి సరఫరా సరాసరి కంటే తక్కువగా ఉన్నదో అక్కడే వంద శాతం పరఫరా చేపట్టాలని అన్నారు. ఈ సమీక్షలో జేసి పద్మాకర్, డిఆర్వో చంద్రశేఖర్, అదికారులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతి



**కేపీహెచ్‌బీ(హైదరాబాద్):** విద్యుదాఘాతంతో ఓ వ్యక్తి మృతిచెందిన ఘటన కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. సీఐ లక్ష్మీనారాయణ తెలిపిన వివరాల ప్రకారం నెల్లూరు జిల్లా ఉదయగిరి మండలం వడ్లమూడు పల్లికి చెందిన పావులూరి సురేశ్ (29) గత రెండేళ్లుగా కేపీహెచ్‌బీ ఫేజ్-7లో నివాసముంటున్నాడు. అమీర్ పేట్‌లో సొంతంగా ఆయన సాఫ్ట్‌వేర్ సంస్థను నిర్వహిస్తున్నాడు. గత మూడు రోజులుగా సురేశ్ తల్లిదండ్రులు ఆయనతో మాట్లాడేందుకు మొబైల్‌కి ఫోన్ చేయగా స్పందించలేదు. దీనితో కూకట్‌పల్లి సంగీత్ నగర్‌లో ఉంటున్న అతని మేనమామను సురేశ్ గదికి వెళ్ళి చూడమని చెప్పారు. ఆయన శుక్రవారం ఉదయం అక్కడకు వెళ్లి చూసేసరికి లోపల గడియ పెట్టి ఉంది. ఇదే విషయం ఇంటి యజమానికి చెప్పి గది తలుపులు తెరిచేందుకు ప్రయత్నించారు. ఎంతకీ తెరచుకోకపోవడంతో వారు 100 నంబరుకు ఫోన్ చేసి తెలిపారు.

# ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఉప్పుల తిరుపతి



చిట్యాల28( ప్రజా పాలన) అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మండల కేంద్రానికి చెందిన ఉప్పుల తిరుపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ప్రసాద్ తెలిపారు. గుజరాత్లో 64వ జాతీయ మహాసభలో ఎన్నుకోవడం జరిగింది. తిరుపతిని గతంలో ఏబీవీపీ కళాశాల అధ్యక్షుడిగా మరియు చిట్యాల టౌన్ ఉపాధ్యక్షుడు, మండల కన్వీనర్ గా విద్యారంగ సమస్యలపై పోరాటాలు చేసినందున ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. కాగా నూతనంగా ఎన్నుకోబడ్డ తిరుపతి మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ బాధ్యత అప్పగించినందుకు ఇంకా ఎన్నో విద్యారంగ సమస్యలపై కృషి చేస్తానని జిల్లా మండల మరియు పూర్వ విద్యార్థుల కు కృతజ్ఞతలు తెలిపారు.

## యాదాద్రి థర్మల్ ప్లాంట్ కింద భూములు కోల్పోయిన రైతులకు అందని నష్టపరిహారం



దామరచర్ల ప్రజాపాలన న్యూస్.... తాళ్ల వీరప్ప గూడెం గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్నట్టు వంటి యాదాద్రి థర్మల్ ప్లాంట్ కింద భూములు కోల్పోయిన రైతులకి సంభందిత సర్వేనెంబర్ 96 లో గల వీర్లపాలెం శివారులో ఉన్నటువంటి భూమికి ఎటువంటి నష్ట పరిహారము చెల్లించకుండా భూమిని స్వాధీనం చేసుకున్నారు అని రాయి కింది లింగమ్మ ఆవేదన వ్యక్తం చెందింది అధికారులు సర్వే చేసి తమ భూమిని ప్రభుత్వానికి అప్పగించారు ఎటువంటి నష్టపరిహారం చెల్లించకుండా భూమిని ఎలా స్వాధీనం చేసుకుంటారు అని అధికారులు వేడుకుంది గత మూడు సంవత్సరాలుగా ఉన్నతాధికారులకు ఎన్ని అర్జీలు పెట్టినా ఇంతవరకు ఎటువంటి నష్ట హారం అందలేదని లింగమ్మ విస్మయం చెందింది వెంటనే తగు న్యాయం చేయగలరని ప్రభుత్వాన్ని వెడుకుంటుంది.

## జనవరి 2న సదరం శిబిరం

మొగుళ్లపల్లి/ప్రజాపాలన : జనవరి 2 తేదిన భూపాలపల్లి లోని సింగరేణి ఏరియా హాస్పిటల్ లో సదరం శిబిరం నిర్వహించడం జరుగుతుంది అని ఐకెపి ఎపియం గాజుల బాబురావు తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సదరం శిబిరానికి హాజరు అయ్యే వారు విధిగా తమ రేషన్ కార్డు,ఆధార్ కార్డ్,ఫోటో,గతంలో వికలాంగుల ధ్రువీకరణ పత్రం మరియు జిరాక్సు కాపి,ఇంతకు ముందు వైద్య పరిక్షలు చేసిన రిపోర్ట్,ఎక్సరేలు తీసుకొని రాగలరని తెలుపడం జరిగింది.ఈ శిబిరంలో అర్థో,ఈఎన్టి,అప్తాల్,ఫిజియోతేరపిస్టు వీటికి సంబంధించిన వారు మాత్రమే సదరం శిబిరానికి రావాలని తెలుపడం జరిగింది.అలాగే ఇంతకు ముందు వచ్చిన వారు హాజరు కావలిసిన అవసరం లేదు అన్నారు.అలాగే సదరం శిబిరానికి వెళ్ళే వారు విధిగా వెలుగు మండల సమాఖ్య మొగుళ్లపల్లి కార్యాలయంలో పాస్ తీసుకొని మధ్యాహ్నం ఒంటి గంట వరకు వచ్చిన వారికి మాత్రమే లోని అనుమతి ఉంటుంది కావున మరిన్ని వివరాలకు ఐకెపి ఎపియం ఫోన్ నం8008200849 కి సంప్రదించండి.

## కాంగ్రెస్ పార్టీ 134వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జగిత్యాల. డిసెంబర్ 28 (ప్రజాపాలన): జగిత్యాల జిల్లా కేంద్రంలోని 134 వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే టి. జీవన్ రెడ్డి నివాసం నుంచి ర్యాలీగా బయలుదేరి పాత బస్టాండ్ వద్ద ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేసినారు. జీవన్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ విజయ లక్ష్మి దేవేందర్ రెడ్డి గిరి నాగభూషణం కొత్త మోహన్ బండ శంకర్ గాజుల రాజేందర్ బోగోజి ముకేశ్ రఘువీర్ సింగ్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం



దేవరకొండ (డిండి)న్యూస్ ప్రజాపాలన: వడిత్య రమేష్ నాయక్అఖిల భారత కాంగ్రెస్ పార్టీ 134 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ నియోజకవర్గంలో డిండి మండల కేంద్రంలో నిర్వహించి కాంగ్రెస్ పార్టీని ఆవిష్కరించారు అనంతరం పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు వడిత్య రమేష్ నాయక్ గారు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నిలు సింగిల్ విండో ఎన్నికల మున్సిపల్ ఎన్నిలకు కార్యకర్తలు సన్నద్దం కావాలని అన్నారు అలాగే రాబోయే లోక్ సభ ఎన్నికల్లో అభ్యర్థి గెలుపు కోసం నాయకులు కార్యకర్తలు ఇప్పుడు నుంచి ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలి పార్టీ పరంగా నాయకత్వం పరంగా కార్యకర్తలకు అందుబాటులో ఉంటాం సహకారం అందిస్తాం తెరాస ప్రభుత్వం అమలుకు సాధ్యం కాని హామీలు ప్రజలకు ఇచ్చి మోసం చేసింది తెరాస ప్రభుత్వం పై ప్రజలు సం .తిరగక ముందే తిరుగుబాటు చేయడం ఖాయం అన్ని అన్నారు రానున్న స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే ప్రతి నాయకుడికి కాంగ్రెస్ పార్టీ పక్షన అండగా ఉంటాం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో డిండి మండల అధ్యక్షులు పున్నం లింగమయ్యా పట్టణ అధ్యక్షులు ముడవత్ మల్లేష్ నాయక్ డిండి పట్టణ మైనార్టీ అధ్యక్షులు ఫిర్ మొహమ్మద్ యం ఏ. ఖలిం .బలమోర్ లకమైయ్యా. శ్రీనివాస్ గౌడ్. తిరుపతి హార్ చంద్ నాయక్. జంగా గిరి. కాసన్న తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పేదలకు అండ కాంగ్రెస్ పార్టీ జెండా: జంగా రాఘవరెడ్డి



తొర్రూరు డిసెంబర్ 28 మహబూబాబాద్/ (ప్రజాపాలన): బడుగు బలహీన వర్గాల పేదలకు అండ కాంగ్రెస్ పార్టీ జెండా అని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ జంగా రాఘవరెడ్డి అన్నారు. శుక్రవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ 134 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల పేద ప్రజలకు అభివృద్ధి జరుగుతుందన్నారు. పేదలను గుర్తించి వారి అభివృద్ధి కోసం కృషి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి నిరంజన్ రెడ్డి. ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ గుండాల నర్సయ్య. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మిత్తింటి వెంకటేశ్వర్లు. తొర్రూరు మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్రాచారి. నాయకులు చిత్తలూరి శ్రీనివాస్. అచ్చిరెడ్డి. నడిగడ్డ శ్రీనివాస్. సోమ రాజశేఖర్, లింగారావు. వెంకట్ రెడ్డి. గజానంద్ పాలిశెటి శ్రీనివాసరావు, భాస్కర్ రెడ్డి. మహేష్ రెడ్డి. తండా రవి. వినోద్ కుమార్. కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



బీరుపూర్. డిసెంబర్ 28 (ప్రజాపాలన): బీరుపూర్ మండల కేంద్రానికి చెందిన పాదం మహిపాల్ (30) అనే యువకుడు రోడ్డు ప్రమాదంలో మరణించారు. మహిపాల్ ఒక్క శుభకార్యానికి హాజరై బీరుపూర్ కు తీరుగు ప్రయాణంలో జగిత్యాల చివరిన సుమంగలి గార్డెన్ వద్ద గురువారం రాత్రి తన మోటర్ సైకిల్ కు బర్రే ఎదురు రావడంతో అదుపుతప్పి తగలడంతో యువకుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. కరీంనగర్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందారు. మృతుని భార్య స్వప్న తల్లిదండ్రులు విలపిస్తుండడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే టి. జీవన్ రెడ్డి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ 134వ ఆవిర్భావ దినోత్సవం



గూడూరు/ ప్రజా పాలన : శుక్రవారం గూడూరు మండల కేంద్రంలో అఖిల భారతీయ కాంగ్రెస్ పార్టీ 133వ ఆవిర్భావ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ,నివాళులు అర్పించారు .తదనంతరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి జెండాను ఆవిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు ఎండి రసూల్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాత్రి సంపత్, ఎలమంద శ్రీనివాస్, చిట్టి వెంకన్న, శ్రీపాల్ రెడ్డి ,మండల యూత్ ఉపాధ్యక్షుడు బొల్లి కొండ మధు, వాంకుడోత్ కొమ్ములు, అజ్మీర లాల్ సింగ్, ప్రదీప్ రెడ్డి ,పూజారి శంకర్, రాచమల్ల రాములు, హెచ్ శివ ,కన్నేబోయిన వెంకన్న, అంబటి సంపత్, మండల మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



పాలకీడు మండల ప్రజాపాలన న్యూస్: దక్కన్ సిమెంట్స్, భవానీపురం వారి అధ్వర్యంలో సాయంత్రం 3:30 గంటలకు పాలకవీడు మండలంలోని మహంకాళి గూడెం నందు సిమెంటు రోడ్లను సిఎస్ఆర్ యాక్టివిటీ కింద నిర్మించుటకు దక్కన్ సిమెంట్స్ యాజమాన్యం వారి నుండి అనుమతి లభించినదని సంస్థ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ.యస్.వెంకటేశ్వర్లు తెలిపారు మరియు సంస్థ డి.జి.యమ్ శ్రీ. నాగమల్లేశ్వర్ రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీ సి.బి.సింగ్, పర్సనల్ మేనేజర్ జె.శ్రీనాథ్ కుమార్, సివిల్ డి.ఎం.ప్రతాప్, మాజీ జెడ్.పి.టి.సి.పి.రాజు,ప్రేమ్, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, మరియు దక్కన్ సిమెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ

# 134వ ఆవిర్భావ దినోత్సవం

మొగుళ్ళపల్లి / ప్రజాపాలన : మొగుళ్ళపల్లి కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 134 వ ఆవిర్భవదినోత్సవం సందర్భంగాపార్టి జెండా ఎగుర వేసి పార్టి అధ్యక్షుడు పోలినేని రాజేశ్వరావు అద్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా పార్టి నాయకులూ మాట్లాడుతుతూ 134 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టి దేశంలో అనేక సంస్కరణలు తెచ్చింది అన్నారు.బ్యాంకులను జతియకరణ చేయడం,రాజబరణలు రద్దు చేయడం ,ధలితులకోసం,మరియు ఆర్థిక సంస్కరణలు చేపట్టడం,గరిబో హటావో లాంటివి ఎన్నో మార్పులు తీసుకురావడంజరిగింది అన్నారు.బడుగు బలహీనవర్గాల సబ్బండ జాతుల కలయికే కాంగ్రెస్ పార్టీ అని. దేశ స్వాతంత్రమ్ .తెలంగాణ రాష్టం ప్రజలకు స్వతాత్రం తెచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని. ఎందరో మహనీయుల త్యాగాల పునాదుల పై నిర్మాణమై దేశ స్వాతంత్ర్య సిద్ధికి, తెలంగాణ రాష్ట ఏర్పాటుకు కారణమైన134 సంవత్సరాల సుదీర్ఘ చారిత్రక నేపథ్యం కల్గిన దేశంభరత మాత దాస్యశృంఖలాల విముక్తికై 30సంవత్సరాల అలుపెరుగని పోరాటం చేసి 10సంవత్సరాల జైలు జీవితం గడిపి దేశ స్వాతంత్ర్య సాధనకు కీలకంగా పనిచేసిన దేశ ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారి నుండి దేశం కోసం, దేశ ప్రజల కోసం, సార్వభౌమాధికారాన్ని, సమగ్రతను కాపాడడం కోసం ప్రాణాలు అర్పించిన భారత రత్న ధీర వనిత ప్రధాని శ్రీమతి ఇందిరా ప్రియ దర్శిని, భారత రత్న మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారితో పాటుగా మరెందరో త్యాగ ధనులను స్మరించుకుంటూ వారి అడుగు జాడల్లో నడుజుకుంటానని ప్రతిజ్ఞచేస్తూ పార్టీ నియమావళికి కట్టుబడి కాంగ్రెస్ పార్టీబలోపేతానికి పనిచేస్తామని అన్నారు. రేపు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, వార్డు మెంబర్, ఎంపిటిసి, జడ్ పి టి సి, సహకార ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థుల విజయానికి సైనికుడిగా పనిచేసి అభ్యర్థులకు విజయం అందించి భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర వెంకటరమణ రెడ్డి గారి నాయకత్వం బలోపేతం చేస్తామని అత్యధిక స్థానాలు నియోజకవర్గ రాహుల్ గాంధీ గారికి బహుమతిగా ఇద్దామని తెలియ చేస్తూ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరికి పేరు పేరున జాతీయ కాంగ్రెస్ పార్టీ అవతరణ, ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు.అంతే కాకుండా పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి 2019 లో రాహుల్ గాంధీ గారినిప్రధానమంత్రి చేయడమే ద్యేయమనిఅన్నారు నాయకులు ఈ కార్యక్రమమలో నాయకులు టీపీసీసీ అర్గనైజేషన్ సెక్రేటర్ సంపెల్లి నర్సింగరావు,జోరుక సదయ్య,బెల్లంకొండ శ్యాం సుందర్ రెడ్డి, నాయకులు కటంగూరి శ్రీరాంరెడ్డి, బత్తిని శ్రీహరి, గుండారపు తిరుపతి, గోలి కృష్ణారెడ్డి, పాల రవి, దేవునూరి కుమార్, దేవునూరి నరేష్, గురజాల మోహనరావు, గడ్డం రాజు, నర్సింహ రెడ్డి ,గాజుల తిరుపతి,విప్లవ రెడ్డి, జయపాల్ రెడ్డి ,శ్రీదర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం




ప్రజా పాలన:రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. 133 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్‌పార్టీ దేశానికి ఎంతో సేవ చేసిందని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఈకార్యక్రమంలో నాయకులు పీసీసీ సభ్యులు మహమ్మద్ అలీ బాబర్, షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ విశ్వం. మండల పార్టీ అధ్యక్షులు కట్ట వెంకటేష్ గౌడ్ మాజీ ఎంపిపి వన్నాడ ప్రకాష్ గౌడ్, కౌన్సిలర్ కొంకళ్ల చెన్నయ్య, పాలమాకుల చెన్నయ్య,బాబు నాయక్ఆకుల ప్రదీప్ రాజేందర్ రెడ్డి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సెప్టిక్ ట్యాంక్‌లో పడి బాలుడి మృతి

సిర్పూర్(టి) : మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రి ఆవరణలో ఉన్న సెప్టిక్ ట్యాంకులో పడి బాలుడు సత్యజిత్(5) మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న ఆరోగ్య కార్యకర్త సుహాసిని కుమారుడు అక్కడే ఆడుకుంటున్నాడు. సెప్టిక్ ట్యాంక్ పైభాగం మూత శిథిలమైంది. బాలుడు ప్రమాదవశాత్తు ట్యాంక్‌పైన ఆడుకుంటూ పడిపోయాడు. సిబ్బంది గమనించి బయటికి తీశారు. అప్పటికే తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. సామాజిక ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేక పోవడంతో సకాలంలో వైద్యం అందలేదు. దీంతో కాగజ్‌నగర్‌కు తరలిస్తుండగా మార్గమాధ్యలో మృతి చెందాడు. సుహాసినిది చింతకుంట గ్రామం. ఆసుపత్రి ఆవరణలో శిథిలావస్థకు చేరిన ట్యాంక్ మరమ్మతులు లేక పోవడంతో ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వైద్యులు అందుబాటులో లేకపోవడంతో బాలుడికి సకాలంలో వైద్యం అందలేదని గ్రామస్థులు ఆరోపించారు.

## కూకట్‌పల్లి ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న 84999 23909 నెంబర్‌కి ఫోన్ ఫోన్ చేయవచ్చు

### – తెరాస కూకట్‌పల్లి కో ఆర్డినేటర్ సతీష్ అరోరా



కూకట్ పల్లి:(ప్రజాపాలన )రెండవసారి ఎమ్మెల్యే గా ఎన్నికైన మాధవరం కృష్ణారావు గెలుపును ఆస్వాదిస్తూ విజయోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు తెరాస కూకట్ పల్లి కో ఆర్డినేటర్ సతీష్ అరోరా తెలిపారు . ముఖ్య అతిధిగా తెరాస కార్యనిర్వాహక అధ్యక్షులు కె .తారకరామారావు వస్తున్నట్లు వెల్లడించారు.ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు హుడా ట్రక్ పార్క్ నందు సభకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు చెప్పారు .ఈ కార్యక్రమానికి ప్రతి డివిజన్ నుండి కార్పొరేటర్లు, నాయకులూ , కాలనీ అధ్యక్షులు , ప్రజలు వచ్చి సభను విజయవంతం చేయాలనీ అన్నారు . కూకట్ పల్లికి మాధవరం గెలుపు అభివృద్ధికి చిహ్నమని అన్నారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న తనకి 84999 23909 నెంబర్ కి ఏ సమయంలోనైనా ఫోన్ చేయవచ్చని తెరాస కూకట్ పల్లి కో ఆర్డినేటర్ సతీష్ అరోరా అన్నారు .

## బీసీలకు అన్యాయం చేయొద్దు

ఆదిలాబాద్ :బీసీ జనాభాకనుగుణంగా పంచాయతీల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో గురువారం పాలనాప్రాంగణం ఎదుట ధర్నా నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. అలాంటిది రిజర్వేషన్లు పెంచాల్సింది పోయి 24 శాతానికి తగ్గించడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వ ఆర్డినెన్స్ జారీతో వెనకబడిన కులాలకు పంచాయతీల్లో తగిన గుర్తింపు లేకుండా పోయే ప్రమాదముందని పేర్కొన్నారు. సామాజిక న్యాయం జరగాలన్నా, బీసీల సమగ్రాభివృద్ధి జరగాలన్నా వెనకబడిన కులాలకు ప్రాతినిధ్యం లభించనపుడే సాధికారత సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ ఆర్డినెన్సును వెంటనే ఉపసంహరించి పూర్తిస్థాయిలో జనాభా తగ్గట్టుగా రిజర్వేషన్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో సీపీఎం రాష్ట్ర, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు తొడసం భీంరావు, బండి దత్తాత్రి, లంక రాఘవులు, అన్నమొల్ల కిరణ్, జాదవ్ రాజేందర్, స్మావి, సంతోష్, గణపతి, చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

## 10లోగా భగీరథ పనులు ముగించాలి

ఆదిలాబాద్ : మిషన్ భగీరథ పనులను జనవరి 10వ తేదీలోగా ముగించాలని ఆదిలాబాద్ పాలనాధికారి దివ్య దేవరాజన్ అధికారులను ఆదేశించారు. గురువారం పాలనాప్రాంగణ సమావేశ మందిరంలో జిల్లాలో కొనసాగుతున్న మిషన్ భగీరథ పనులపై సమీక్షించారు. మండలాల వారీగా ఆయా పనులపై ఆరా తీశారు. రోజువారీ నీటి సరఫరా, బల్క్‌వాటర్ చేరవేత, పైపులైను పనులు ఎంత వరకు వచ్చాయనేది అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు 720 గ్రామాలకు నీటి సరఫరాకు అవసరమైన ఏర్పాట్లు చేసామని అధికారులు తెలిపారు. జిల్లాలో రహదారులపై పైపులైను లీకేజీలతో నీరు వృథాగా పోతోందని, వెంటనే ఆయా ప్రాంతాల్లో మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

## స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించండి



ఆత్మకూర్ ఎం , ప్రజాపాలన న్యూస్ :- మండల కేంద్రములోని స్థానిక జె ఏ ఎస్ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశానికిముఖ్య అధితిగా విచ్చేసిన డీసీసీ అధ్యక్షులు బూడిద బిక్షమయ్యా గారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు అధైర్యపడొద్దు వారికి ధైర్యం చెప్పారు. ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని కార్యకర్తలకు హామీ ఇచ్చారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ ఢంకా మోగించాలని , ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేయలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాస లాక్ష్మారెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు కొడిత్యాల నరేందర్ గుప్తా , జడ్పీటీసీ సభ్యులు గంగాపురం మల్లేషం , పి ఏ సి ఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి , ఎంపీటీసీ సభ్యులు దీగోజు నరసింహ చారి , మండల నాయకులు కె . అనంత రెడ్డి , కె . హనుమంతు పట్టణ శాఖ అధ్యక్షులు జెన్నాయికోడే నగేష్ , యువజన కాంగ్రెస్ నాయకులు చెరుకు శ్రీనివాస్ , ఎలాగందుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అధికారుల రివ్యూ మీటింగ్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే



కూకట్ పల్లి:(ప్రజాపాలన )మూసాపేట్ సర్కిల్ మున్సిపల్ అధికారుల రివ్యూ మీటింగ్ నందు పాల్గొన్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ని జెడ్ సి శంకరయ్య , డిప్యూటీ కమీషనర్ మమత లు అందరి తరుపున ఎమ్మెల్యే గా రెండవసారి ఎన్నికయిన సందర్బంగా ఆయన్ని ఘనంగా సన్మానించారు. మమత మాట్లాడుతూ నాయకులూ , అధికారులు సంయమనంతో ముందుకు సాగుతూ అభివృద్ధికి తోడ్పడడం వలన ప్రజల ఆదరాభిమానాలు పొందవచ్చని అన్నారు. కూకట్ పల్లి లో మాధవరం అధికారులకు ఇచ్చే తోడ్పాటు ప్రశంసనీయమని అన్నారు .

## జాతీయ స్థాయి హాండ్ బాల్ క్రీడా పోటీలకు వేదికగా సిద్దిపేట

సిద్దిపేట బ్యూరో, డిసెంబర్ 28: జిల్లా కేంద్రమైన సిద్దిపేటలో అంతర్జాతీయ స్థాయి హాండ్ బాల్ క్రీడా పోటీలకు సిద్దిపేట వేదిక కానున్నది. జనవరి 12 నుండి 16 వరకు సిద్దిపేటలో అంతర్జాతీయ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం ఏర్పాటు చేసేందుకు జిల్లా జాయింట్ కలెక్టర్ పద్మాకర్ అధికారులతో శుక్రవారం కాలెక్టర్ కార్యాలయంలో సాయంత్రం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రాష్ట్రాల నుండి హాండ్ బాల్ క్రీడాకారులు పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్నారని, వారికి ఏలాంటి ఇబ్బందులు ఎదురు కాకుండా బోజన వసతి, 5 రోజుల పాటు ఇక్కడే ఉండే విదంగా ఏర్పాట్లు చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. సిద్దిపేట మండలం మిట్టపల్లి, ఎన్సాన్‌పల్లి, మైనార్టీ గురుకుల పాఠశాలలతో పాటు మెడిరియన్, వికాస్ పాఠశాలల్లో వచ్చే క్రీడాకారులకు విడతి ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమీక్షలో డిఆర్వో చంద్రశేఖర్, డీఈఓ రవికాంత్, డిసీపీ నర్సింహ్మారెడ్డి, అదికారులు పాల్గొన్నారు.

# చిన్ని

# 13 ఏళ్లకే సాఫ్ట్‌వేర్ కంపెనీ



**దుబాయ్‌లో కేరళ చిన్నోడి ఘనత**

దుబాయ్, డిసెంబరు 16: స్కూలుకు వెళ్లాల్సిన వయసులో ఆ బుడతడు ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీకి అధిపతి అయ్యాడు. ఐదేళ్లకే కంప్యూటర్‌లో ప్రావీణ్యం సాధించి.. తొమ్మిదేళ్ల వయసులోనే మొబైల్ అప్లికేషన్ రూపొందించాడు ఆదిత్యన్ రాజేశ్. ఇప్పుడు మరో అరుదైన ఘనత సాధించాడు. 13 ఏళ్లకే 'ట్రైనిట్ సొల్యూషన్స్' అనే సాఫ్ట్‌వేర్ కంపెనీని దుబాయ్‌లో స్థాపించాడు. ఆదిత్యన్ కేరళలోని తిరువల్లార్‌లో జన్మించాడు. రాజేశ్‌కు ఐదేళ్లున్నప్పుడు అతడి తల్లిదండ్రులు దుబాయ్‌కు వలస వెళ్లారు. స్నేహితులెవరూ లేకపోవడంతో కంప్యూటర్ మీద ఆసక్తి పెంచుకున్నాడు. తొమ్మిదేళ్లకే మొబైల్ అప్లికేషన్ రూపొందించాడు. ప్రస్తుతం రాజేశ్ స్థాపించిన కంపెనీలో ముగ్గురు ఉద్యోగులున్నారు. వీరు అతడు చదువుతున్న పాఠశాలకు చెందిన వారే కావడం విశేషం! తమకు 12 మంది క్లైంట్లు ఉన్నారని.. వీరికి వెబ్‌సైట్ డిజైన్‌తో పాటు కోడ్‌నూ ఉచితంగా అందజేస్తున్నామని వెల్లడించాడు.

# ఆశకు అంతెక్కడ?



హిమాలయాలలో నిధి నిక్షేపాలుంటాయని ఎందరో చెబితే, వాటిని సాధించి తెచ్చుకుందామని నలుగురు మిత్రులు బయలుదేరారు. అక్కడ వాళ్లకు ఒక సిద్ధుడు కనిపించాడు. అతడు వాళ్ల ప్రార్థన ఆలకించి, తలా ఓ ఉంగరం వేలికి తొడిగి, 'కొండల్లో, అడవుల్లో తిన్నగా వెళ్లండి. మీ వేలికున్న ఉంగరం ఎక్కడ జారిపడుతుందో, అక్కడ తవ్వండి. ఎవరి ప్రాప్తం ఎలా ఉందో మరి!' అన్నాడు. గునపాలు, గోనె సంచులు పట్టుకుని వాళ్లు కనుమ దారి పట్టారు. అలా రెండు రోజులు నడిచేసరికి ఒకడి ఉంగరం జారి కింద పడింది. వాడు అక్కడ తవ్వాడు. బండెడు రాగి ఇటుకలు కనిపించాయి. 'వీటిని తీసుకెళ్లి అమ్ముకుందాం. చాలా డబ్బొస్తుంది' అన్నాడు. 'మేం ఇంకా ముందుకెళ్తాం' అన్నారు మిగతా వాళ్లు. మొదటివాడు రాగి ముద్దలు తీసుకుని వెళ్లిపోయాడు. ముగ్గురు మిత్రులూ మరో రెండు రోజులు నడవగానే రెండోవాడి ఉంగరం జారిపడింది. అక్కడ తవ్వితే, వెండి దిమ్మెలు బయట పడ్డాయి. వాడు వాటిని తీసుకోగా మిగిలిన ఇద్దరూ ముందుకు సాగారు. తర్వాత మూడోవాడి ఉంగరం జారి పడింది. అక్కడ తవ్వితే బంగారం బయటపడింది. వాడు సంబరపడి, 'ఇద్దరం పంచుకుని వెళ్లిపోదాం!' అన్నాడు. 'నువ్వెళ్లు. నేనురాను! నాకు వెలకట్టలేని మణిమాణిక్యాలు దొరకవచ్చుకదా!' అంటూ నాలుగోవాడు ముందుకు సాగిపోయాడు. వాడు చాలా దూరం నడిచి, ఓ పెద్దలోయ అంచున ఆగాడు. అక్కడ వాడి ఉంగరం జారి ఆ లోయలోకి దొర్లుకుంటూ వెళ్లిపోయింది. లోయ చుట్టూ రాతిగోడల్లా నిటారుగా కొండలు! వాడు అతి కష్టం మీద లోయలోకి దిగాడు. ఎంత వెతికినా ఉంగరం కనిపించలేదు. దుబ్బులా పెరిగిన గడ్డమూ మీసాలతో ఓ పిచ్చివాడు కనిపించాడు. మణులూ మాణిక్యాలూ పొదిగిన ఓ పెద్దచక్రం కళ్లు మిరుమిట్లు గొలుపుతూ, వాడి తల మీద గిరగిరా తిరగుతోంది. ఎటు వెళితే అటు వాడితో బాటే వస్తోంది. 'భయపడకు!' అంటూ దగ్గరికి వచ్చాడు వాడు. 'నేనూ నీలాగా వచ్చిన వాణ్నే! ఇప్పుడు నేను నీకు కనిపించినట్లే, అప్పుడు ఈ చక్రాన్ని నెత్తిన మోస్తూ ఒకడు నాకు కనిపించాడు. వాణ్ని వదిలేసి ఇది నన్ను పట్టుకుంది. మణి మాణిక్యాలు లభించాయన్న సంతోషం క్షణమైనా లేకపోయింది. ఈ చక్రం నెత్తి మీది నుంచి దిగదు. ఇంటికి పోదామంటే చక్రాన్ని మోసుకుంటూ కొండలు ఎక్కలేను. ఎవరొస్తారా అని ఎదురుచూస్తూ, ఆకులలములతో ప్రాణం నిలుపుకుంటున్నాను. నా పాలిట దేవుడిలా ఇన్నాళ్లకు నువ్వొచ్చావు' అంటూ చేతులు మోడ్చాడు. వెంటనే ఆ చక్రం గిర్రున తిరుగుతూ, నాలుగో మిత్రుడి తలమీదికెక్కింది. వాడు ఆర్తనాదాలు చెయ్యసాగాడు. 'మరేం దిగులు పడకు! మన లాంటి వాడు మరొకడెవడైనా వచ్చి నిన్ను రక్షించేదాకా వేచి చూస్తూ ఉండు!' అని ధైర్యం చెప్పి, ఆ పిచ్చివాడు లోయలోంచి బయటపడ్డాడు.

## దారి కనుక్కోండి



## రంగులు వేయండి



## ఈ శునకాలు ప్రత్యేకమైనవి...




నేపాల్ గడ్డపై సంభవించిన అత్యంత తీవ్రమైన భూకంపం ఇదే. వేల మంది ప్రాణాలు కోల్పోయిన ఈ ఘటనలో ఆపన్నహస్తం అందించండానికి, శిథిలాల్లో చిక్కుకున్న వారిని రక్షించడానికి అన్ని దేశాల సైనికులు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. త్రివిధ దళాలు, ప్రత్యేక బృందాల సైనికులతో పాటు, శునకాలు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. అయితే ఆ శునకాల ప్రత్యేకత ఏంటీ? వాటిని ఏ సమయాల్లో ఉపయోగిస్తారు? వంటి విశేషాలు తెలుసుకుందాం..

వరదలు, భూకంపాలు, తుపానులు వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు శిథిలాల కింద చిక్కుకున్న వారిని గుర్తించడానికి, అగ్ని, రైలు ప్రమాదాలు జరిగినప్పుడు, విమానాలు కూలినప్పుడు వ్యక్తులను గుర్తించడానికి ఇలా చాలా సందర్భాల్లో ప్రత్యేక శిక్షణనిచ్చిన శునకాలను ఉపయోగిస్తారు. ఈ శునక బృందాలను 'వలంటీర్ సెర్చ్ అండ్ రెస్క్యూ డాగ్ టీమ్స్'(ఎస్ఏఆర్) అంటారు. మానవుల నుంచి వచ్చే శరీర వాసన ద్వారా ఇవి మనుషుల్ని గుర్తిస్తాయి. నేరస్తుల ఆచూకీ పట్టుకోవడానికి వీటిని ఉపయోగించరు. 'లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అండ్ ఎమర్జెన్సీ సర్వీసెస్ ఏజన్సీ'ల ఆధ్వర్యంలో ఈ శునకాలు పనిచేస్తాయి. ఈ టీమ్స్‌ని ఉపయోగించుకోవడానికి ఎలాంటి ఫీజు ఉండదు. ప్రైవేట్ ఇండివిడ్యువల్స్ కోసం వీటిని ఉపయోగించరు.

– ఈ బృందాలు రాత్రింబవళ్లు పనిచేస్తాయి. ముఖ్యంగా ప్రకృతి వైపరీత్యాల సమయంలో 24 గంటలు గాలింపు చర్యల్లో భాగమవుతాయి.

– ఈ శునకాలు మృతదేహాల్ని కూడా గుర్తిస్తాయి. ఇవి తుపానులు వచ్చిన సందర్భాల్లో నీళ్లలో ఉన్న వారిని గుర్తిస్తాయి. వీటికి ఈత కొట్టడంలో ప్రత్యేక శిక్షణ ఇస్తారు.

– జర్మన్ షెపర్డ్స్, డాబర్‌మాన్స్, రాట్‌వీలర్స్, గోల్డెన్ రిట్రైవర్స్, గెయింట్ షెనాజర్స్, లాబ్రాడర్స్, ఆసే?ట్రలియన్ షెపర్డ్స్, బ్లడ్‌హౌండ్స్ మొదలైన జాతులకు చెందిన శునకాలకు ఎస్ఏఆర్‌లో శిక్షణ ఇస్తారు.

– ఎస్ఏఆర్(సార్)లో శిక్షణ పొందిన శునకాలు ఆదేశాలిచ్చినప్పుడు మాత్రం కరుస్తాయి, మిగిలిన సందర్భాల్లో ఎవరికి ఏ హానీ చేయవు. వ్యక్తులను గుర్తించేటప్పుడు కానీ, గుర్తించినప్పుడు కానీ దుందుడుకుగా ప్రవర్తించవు.

– వీటికి శిక్షణ ఇవ్వడానికి దాదాపు రెండు సంవత్సరాలు పడుతుంది. వారంలో మూడు రోజుల పాటు ప్రత్యేక తర్ఫీదునిస్తారు.

– ఎస్ఏఆర్ హ్యాండ్లర్స్ (శునకాలను పట్టుకునే వ్యక్తులు) ఎలాంటి వాతావరణంలోనైన పనిచేయడానికి సిద్ధంగా ఉంటారు. శునకాలకు శిక్షణను ఇచ్చేది కూడా వీరే. ఈ శునకాల పూర్తి బాధ్యత, భద్రత వీళ్లదే.

సార్ డాగ్స్‌లో రకాలు .. ఎయిర్ సెంట్ డాగ్స్: గాలిలో కలిసి ఉన్న మానవ శరీర వాసన ఆధారంగా ఇవి మనుషుల్ని కనిపెడతాయి.

ట్రాకింగ్ డాగ్స్: తప్పిపోయిన వ్యక్తికి సంబంధించిన దుస్తుల్ని శునకాలకు చూపించడం వల్ల ఆ వ్యక్తుల్ని గుర్తుపడతాయి.

వాటర్ సెర్చ్ డాగ్స్: నీళ్లలో పడి కనిపించకుండ పోయిన వారి ఆచూకీ కోసం వీటిని ఉపయోగిస్తారు.

# స్వామియే శరణం అయ్యప్ప



**కార్తీక మాసం ప్రారంభంతోనే లక్షలాదిమంది భక్తులు హరిహర సుతుడు అయ్యప్పస్వామి దీక్షలను ప్రారంభిస్తారు. కఠిన నియమాలతో, నిష్ఠలతో 41 రోజుల పాటు మండలదీక్ష చేయడంతో మాలధారులు పునీతులవుతారు. ఆధ్యాత్మిక జీవనశైలి అలవడుతుంది. తెల్లవారుఝామున లేచి బ్రహ్మముహూర్తంలో చన్నీటి స్నానం చేయడం.. కటిక నేలపై నిద్రపోవడం..నల్లని బట్టలు ధరించి చందన ధారణతో ప్రతి ఒక్కరిని స్వామి అని పిలవడం... ప్రతి ఒక్క మాలధారుడి జీవనశైలిని మార్చివేస్తుంది.**

**నియమాల తోరణం..**

కేరళలోని పత్తనం తిట్ట జిల్లాలో పశ్చిమ కనుమల్లో శబరిమల క్షేత్రం నెలకొనివుంది. స్వామిని ఏడాదిలో కొన్ని రోజులు మాత్రమే దర్శించుకోవాల్సివుంటుంది. ముఖ్యంగా మలయాళ వృశ్చికమాసం (నవంబరు-డిసెంబరు)లో మండల చిరప్పు ప్రారంభమవుతుంది. ఇందు కోసం కార్తికం ముందునుంచి దీక్ష తీసుకుంటారు. ఆ రోజు నుంచి భక్తుల జీవనశైలి మారిపోతుంది. నల్లని బట్టలు ధరించి, బ్రహ్మచర్యాన్ని పాటిస్తూ ఏకభుక్తం ఉంటూ. వారు సాగించే దీక్షలోని నియమాలు సామాన్యులకు కఠినమే. అలాగే దీక్షా సమయంలో అందరూ 'స్వామి'గా భావించి వ్యవహరించడం అపురూప అనుభూతిని ఇస్తుంది. మండలకాలం అంటే 41 రోజుల పాటు స్వామిదీక్షను పూర్తిచేసుకొని ఇరుముడిని కట్టుకొని శబరిమలకు వెళ్లాలి. నేతితో నిండిన కొబ్బరికాయలు, పూజాద్రవ్యాలు, బియ్యం, వస్త్రాలు... తదితరాలతో నిండిన ఈ మూటను గురుస్వామి భక్తుల శిరసున ఉంచుతారు.

ఎరుమేలితో ఆరంభం..

ఇరుముడి తలదాల్చిన భక్తబృందం ఎరుమేలి నుంచి అసలు యాత్రను ప్రారంభిస్తుంది. ఈ దీక్షకు మతంతో సంబంధం లేదన్న వాస్తవాన్నీ, అసలైన లౌకిక భావన భారతీయుల సొంతమనీ వెల్లడి చేసే వేదిక ఎరుమేలే! హైందవ ధర్మానుసారం దీక్షచేసిన భక్తులు తొలుత ఇక్కడి వావర్ మసీదును దర్శించుకొని అక్కడి ప్రసాదాన్ని స్వీకరిస్తారు. ఈ సందర్భంలోనే రంగులు జల్లుకొని వాద్యబృందాలు తోడు రాగా 'పేటతుల్లాల్'ను నిర్వహిస్తారు. పిదప ఎరుమేలిలోని ధర్మశాస్తకు పూజలు చేస్తారు. ఇక్కడి నుంచి శబరిగిరికి చేరే పెద్దపాదం, చిన్నపాదం అనే మార్గాలు ఉన్నాయి. చిన్నపాదం అంటే ఎరుమేలి నుంచి పంపాతీరం వరకూ వాహనాల్లో ప్రయాణించి అక్కడ స్నానం చేసి నీలిమలను అధిరోహిస్తారు.

ఇక పెద్దపాదం అంటే ఎరుమేలి నుంచే నడుస్తూ దాదాపు 80 కిలోమీటర్లు నడిచి కొండకు చేరడం! ఈ వనయాత్ర చేసే భక్తులు మొదట 'పెరుర్‌తోడు'కు వెళ్లి స్నానాదికాలు ముగించి అక్కడి దేవుణ్ని పూజిస్తారు. తరవాత కాలైకట్టి అనే ప్రాంతానికి వెళ్తారు. పిదప అళుదా నదీ తీరానికి వెళ్లి పవిత్ర స్నానమాచరిస్తారు. ఈ నదీ ప్రవాహానికి కారణమైన గాథను గురుస్వాములు తప్పనిసరిగా చెబుతారు. అయ్యప్ప చంపిన మహిషి కార్చిన కన్నీరే నదిగా మారిందని అంటారు. ఇక్కడ చిన్నరాయిని తీసుకొని అళుదామేడు దాటి ఇంజిపరైకోటై చేరుకొంటారు. కళిడం కుండ్రు అనే ప్రదేశంలో ఈ రాయిని వేస్తారు. కరిమల యాత్రకు శ్రీకారం చుడుతారు. పెరియనపట్టం, చెరియనపట్టం మీదుగా పంపకు (దీనినే పంబ అని వ్యవహరిస్తారు) చేరతారు.. ఈ వనయాత్రలోనే కొందరు భక్తులు శక్తిపూజ చేసి అన్నదానం చేస్తుంటారు.

కనులార దర్శించేవేళ..

పంపానదిలో స్నానం చేసి అక్కడి గణపతికి ఇరుముడిని చూపిస్తారు. తరవాత దాదాపు అయిదు కిలోమీటర్ల ఎత్తున్న నీలిమలను ఎక్కాలి. అనంతరం శరంగుత్తికి వెళ్లాలి. ఈ ప్రదేశంలోనే తొలిసారి మాలను ధరించిన కన్నెస్వాములు- ఎరుమేలి నుంచి తీసుకువచ్చిన శరాలను గుచ్చాలి. తరువాత సన్నిధానంలోకి అడుగుపెడుతారు. అప్పటి వరకు కొండలు, కోనలు దాటుకొంటూ వచ్చిన భక్తులు స్వామివారి ఆలయం చూడగానే ఆధ్యాత్మిక అనుభూతికి గురవుతారు. ఇరుముడిని దాల్చిన స్వాములు పవిత్రమైన పదునెట్టాంబడి (పద్దెనిమిది మెట్లు) మీదుగా దేవాలయాన్ని చేరేందుకు సిద్ధమవుతారు. ఆలయానికి ద్వారపాలకులైన కడుత్తస్వామి, కరుప్పస్వామిలకు టెంకాయలు కొడుతారు. ఆ మెట్లను ఎక్కి స్వామి సన్నిధికి ప్రదక్షిణ చేసి ఇరుముడిని అయ్యప్పకు చూపించి ఆలయం నుంచి కిందికి దిగడంతో యాత్రలోని ప్రధానభాగం పూర్తవుతుంది.

నేతి అభిషేకం

చిన్నపాదం, పెద్దపాదం ఏదైనా యాత్ర ఆద్యంతం స్వామి నామసర్మణతో శరణుఘోషతో సాగుతుంది. వేలాదిమంది భక్తులతో కోలాహలంగా వుండే ఈ ప్రాంతం అనునిత్యం స్వామియే శరణం అయ్యప్ప, స్వామియే అయ్యప్పో.. లాంటి ఆధ్యాత్మిక నినాదాలతో అక్కడి కొండలు ప్రతిధ్వనిస్తాయి. మండల చిరప్పు, మకర విలక్కు సమయాల్లో ప్రతిరోజు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ నేతితో అభిషేకాలు జరుగుతుంటాయి. భక్తులు చేయించే ఈ అభిషేకాన్ని ఇలా విశ్లేషిస్తారు. 'ఆత్మజ్ఞానాన్ని తెలుసుకోవడం ఇందులో ఇమిడివుంది. అలాగే నెయ్యిని తీసుకొచ్చిన కొబ్బరి చిప్పల్ని హోమాగ్నిలో వెయ్యాలి. భక్తుడి కర్మఫలాన్ని ఆ ప్రజ్వలనం ధ్వంసం చేస్తుంది'.

తరువాత భక్తులు మాలికాపురత్తమ్మ ఆలయాన్ని , నాగరాజ, నాగాయక్షి ఆలయాలను దర్శించుకొంటారు. మాలికాపురత్తమ్మ ఆలయంలో కొబ్బరికాయను ఆ గుడి చుట్టూ తిప్పి వదిలేస్తారు. ఇక్కడ కొబ్బరికాయను కొట్టే ఆచారం లేదు.!

ఎరుమేలి నుంచి శబరిమల వరకూ సాగే యాత్ర మకరసంక్రాంతి రోజున తుది ఘట్టానికి చేరుతుంది. వేనవేల సంఖ్యలో భక్తులు శబరికొండ నుంచి నీలకల్ ప్రాంతం వరకు వుంటారు. తిరువాభరణాల వూరేగింపు చూసిన భక్తులు స్వామి శరణాలను వల్లిస్తారు.

ఎలా చేరుకోవాలి

- రైలులో వెళ్లే భక్తులు చెంగనూర్ లేదా కొట్టాయం రైల్వేస్టేషన్లలో దిగి కారు లేదా బస్సుల ద్వారా పంప చేరుకోవచ్చు.
- దేశంలోని అనేక ప్రాంతాలనుంచి రవాణాసౌకర్యం ఉంది.
-కొచ్చి లేదా తిరువనంతపురం విమానాశ్రయాలకు చేరుకోవాలి. అక్కడ నుంచి వాహనాల ద్వారా పంప చేరుకోవాలి. అక్కడ నుంచి కాలినడకన ముందుకెళ్లి స్వామిని దర్శించుకోవాలి.



# బీసీలను రాజకీయంగా అణచివేస్తున్న ప్రభుత్వాలు

## మండల అధ్యక్షులు బొడ్డు కిరణ్ కుమార్ ఎంపీపీ చల్ పూరి వెంకన్న

గూడూరు/ ప్రజా పాలన : శుక్రవారం గూడూరు మండలం అంగడి సెంటర్ లో బీసీ సంఘం మండల అధ్యక్షులు బొడ్డు కిరణ్ కుమార్ అధ్యక్షతన సమావేశం జరిగినది ఈ సమావేశంలో బొడ్డు కిరణ్ కుమార్, చల్ పూరి వెంకన్న హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటులో ఉద్యమాలు చేసి త్యాగాలు చేసింది బీసీ లేనని, కొత్త రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లలో అన్యాయం చేస్తున్నారని బీసీ రిజర్వేషన్లను 50 శాతానికి పెంచాలని ప్రభుత్వాలను డిమాండ్ చేస్తుండగా ప్రస్తుత ప్రభుత్వం 34% రిజర్వేషన్ కలిగి ఉన్న 23 శాతం తగ్గించి వారి ఆత్మగౌరవాన్ని కించపరుస్తున్నారని 53 శాతం ఓటర్లు ఉండగా రిజర్వేషన్లు తగ్గించి బీసీలను రాజకీయంగా అనిచి వేస్తున్నారని వారు అన్నారు. అదేవిధంగా 31.5 శాతం బీసీ ఓటర్లు ఉండగా బీసీలకు ఒక్క గ్రామపంచాయతికి కూడా కేటాయించలేదని గతంలో ఉన్న ప్రభుత్వాలు, ప్రస్తుత ప్రభుత్వాలు కూడా బీసీలను ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయని, కొత్త



ప్రభుత్వం బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమానికి మండల ప్రధాన కార్యదర్శి ఏదు నూరి వెంకన్న, మండల నాయకులు మేరెడ్డి సురేందర్, పోలిశెట్టి సురేష్, కామ గాని యాదగిరి, సామల చంద్ర మొగిలి, సమ్మెట సుధాకర్, జక్కుల రాజు ,బొందె ని సంపత్ ,ఎండి అహ్మద్, ఏం డి రహీమ్ ,నా మని సదానందం ,కడు దుల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ సెప్టిక్ ట్యాంక్ ఆపరేటర్ల నమోదు

హైదరాబాద్:స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో భాగంగా స్వచ్ఛ తెలంగాణ కోసం రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం. 176 మల వ్యర్థాలు మరియు మలినాల నిర్వహణ పాలసీని తీసుకువచ్చింది. ఇందులో భాగంగా నగరంతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు వరకు ప్రైవేట్ సెప్టిక్ ట్యాంకర్ల ఆపరేటర్లు విధిగా తేది. 07 జనవరి 2019 సాయంత్రం 5 గంటల వరకు నమోదు చేసుకోగలరు. దీనికి ఎలాంటి రుసుం వసూలు చేయడం జరగదు.

ప్రైవేటు సెప్టిక్ ట్యాంకర్ల ఆపరేటర్లు సెప్టిక్ ట్యాంక్‌ల నుంచి సేకరించిన మల వ్యర్థాలను ఖాళీ ప్రదేశాల్లో ఎక్కడబడితే అక్కడ పారబోస్తే భూగర్భ జలం కలుషితం అవుతుంది. కాబట్టి ఆపరేటర్లు సక్రమంగా పర్యావరణానికి హాని కలగకుండా ఉండేందుకు ఈ నమోదు కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో నమోదు చేసుకున్న ఆపరేటర్లు మల వ్యర్థాలను జలమండలి నిర్వహించే ఎస్టీపీల్లోకి చేర్చవచ్చు.

ఒకవేళ 07.01.2019 తరువాత ఎవరైనా సెప్టిక్ ట్యాంకర్ల ఆపరేటర్లు జలమండలిలో నమోదు చేసుకోకుండా మల వ్యర్థాలను సేకరిస్తే వాహానాన్ని స్వాధీనం చేసుకోవడంతో పాటు చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

మరింత సమాచారం కొరకు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. హైదరాబాద్ వాటర్. జీఓవీ. ఇన్ (www.hyderabadwater.gov.in) వెబ్‌సైట్‌ను మరియు సీజీఎమ్, క్వాలిటీ కంట్రోల్ సర్కిల్ కార్యాలయం, ఖైరతాబాద్ లేదా సెల్ నెంబర్ 9989985817ను సంప్రదించవచ్చు.

## న్యూ ఇయర్ వేడుకల్లో

# నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

## ఈ న్యూ ఇయర్ వేడుకలను 'జీరో యాక్సిడెంట్ డే' అండ్ 'ఇన్సిడెంట్ ఫ్రీ డే'గా జరుపుకోవాలి -మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఎన్ కోటిరెడ్డి



మహబూబాబాద్ బ్యూరో, డిసెంబర్ 28 (ప్రజా పాలన): న్యూ ఇయర్ వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ ఎన్. కోటిరెడ్డి తెలిపారు. జిల్లాలో డిసెంబర్ 31 రాత్రికి నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు వెలువరించారు. జీరో యాక్సిడెంట్ డే గా ప్రజలు తమ తమ గృహాలకు క్షేమంగా వెళ్లేలా చూసుకోవాలని సూచించారు. డ్రంకెన్ డ్రైవ్ చేయొద్దని కూడా హెచ్చరించారు. స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహిస్తాం అన్నారు. డిసెంబర్ 31న జరిగే నూతన సంవత్సర వేడుకలు సజావుగా, శాంతియుతంగా సాగాలని జిల్లా ఎస్పీ కోరారు. డిసెంబర్ 31న రాత్రి 8 గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు మాత్రమే న్యూ ఇయర్ వేడుకలకు అనుమతి ఉంటుందన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో ప్రతి సంవత్సరం మద్యం మత్తులో ఎంతో మంది తమ విలువైన ప్రాణాలు కోల్పోవడమేకాక ఇతరుల ప్రాణాలు పోవడానికి కారణమవుతున్నారని ఎస్పీ అన్నారు. జిల్లా పరిధిలో గతేడాది పోలీసులు తీసుకున్న ముందస్తు చర్యల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగలేదన్నారు. ఈసారి నూతన సంవత్సర స్వాగత వేడుకల్లో కూడా గతేడాదిలాగానే ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, ప్రమాదాలు జరగకుండా చేసుకోవాలన్నారు. ఈ న్యూ ఇయర్ వేడుకలను 'జీరో యాక్సిడెంట్ డే' అండ్ 'ఇన్సిడెంట్ ఫ్రీ డే'గా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. నిబంధనలు అతిక్రమించినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# డిఎస్పీ సృజన ఆధ్వర్యంలో ఈ చలాన్‌పై అవగాహన కార్యక్రమం




ప్రజాపాలనా,వనపర్తి: వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రధానకూడలి అయిన రాజీవ్ చోరస్థ లో లిఈ చాలాన్‌లి విదానం ఎస్పీ అపూర్వ రావు ఆదేశాలమేరకు డిఎస్పీ స ృజన ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం



నిర్వహించారు.ట్రాఫిక్ నియమనిబంధనలను వాహనదారులు ఖచ్చితంగా పాటించడం ద్వారా సురక్షితమైన ప్రయాణాలు చేయాలని డీఎస్పీ స ృజన పట్టణ ప్రజలను,వాహనదారులను కోరారు.మైనర్లు వాహనాలు నడపడం,వాహనాలపై ట్రిపుల్ రైడింగ్ చేసేవారి మీద కఠిన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ స ృజన హెచ్చరించారు.పోలీసు పై వస్తున్నా అవినీతి ఆధార రహిత ఆరోపణలను అరికట్టడం లో ఈ చాలం ఏంటో తోడ్పడుతుందని డిఎస్పీ స ృజన అన్నారు.

# వనపర్తి నల్ల చెరువుకు కృష్ణా నదీ జలాలు



వనపర్తి : వనపర్తి పట్టణంలోని నల్ల చెరువు(మినీ ట్యాంక్‌బండ్)కు కృష్ణా నదీ జలాలు పరవళ్లు తొక్కాయి. ఎంజీకేఎల్ఐ కాలువల ద్వారా నల్ల చెరువుకు కృష్ణా నీళ్లు వచ్చినట్లు మున్సిపల్ చైర్మన్ రమేశ్ గౌడ్ తెలిపారు. ఎమ్మెల్యే నిరంజన్ రెడ్డి కృషి వల్లే నల్ల చెరువుకు కృష్ణా జలాలు రావడం సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృష్ణా జలాలకు స్థానిక నేతలు పూజలు చేశారు.



**కూకట్ పల్లి:(ప్రజాపాలన )ఎస్సై నారాయణ్ సింగ్ మర్యాద పూర్వకంగా రెండవసారి ఎన్నికైన ఎమ్మెల్ల్యే మాధవరం కృష్ణారావు ను బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియ చేసారు.**

# ఇక గిరి గ్రామాల్లో వారిదే రాజ్యం..



ఆదిలాబాద్: భీంపూర్ మండలం కరంజి-టి పంచాయతీలో కొనసాగిన కరన్‌వాడి గ్రామమిది. ఆదివాసీలు అత్యధికంగా కలిగిన ఈ గ్రామం నూతన పంచాయతీగా అవతరించింది. దీంతో నూతన పంచాయతీ భవనానికి రంగులు వేసుకుని.. ఆ భవనంలో అవసరమయ్యే ఫర్నీచర్‌ను వారే సమకూర్చుకున్నారు.

మా ఊరిలో మా రాజ్యం అన్న గిరిపుత్రుల నినాదం త్వరలచి కార్యరూపం దాల్చనుంది. గూడాలు, తండాలను పంచాయతీలుగా ప్రకటించడంతో ఒకప్పుడు 866 పంచాయతీలతో ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్‌జిల్లా ఇపుడు 1508 పంచాయతీలకు చేరుకుంది. తాజాగా షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజన ప్రాంతాలతో పాటు 100 శాతం ఎస్టీలు కలిగిన గ్రామాలు, మైదానప్రాంతంలోనూ ఎస్టీలకు సర్పంచులుగా అవకాశం కల్పిస్తూ పంచాయతీల వారీగా ప్రభుత్వం రిజర్వేషన్లను ప్రకటించింది. ప్రధానంగా ఆదిలాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో సర్పంచి స్థానాలు అత్యధికంగా ఎస్టీలకే రిజర్వు కాగా.. మంచిర్యాల, నిర్మల్ జిల్లాలోనూ ఎస్టీలకు గతం కంటే సర్పంచి స్థానాలు పెరగడంతో గిరిజన గ్రామాల్లో స్వయం పాలనకు తెరలేచి ప్రగతికి బాటలు పడనున్నాయి.

అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండే గిరిజన ప్రాంతాల్లో రాబోయే రోజుల్లో అభివృద్ధి కనిపించనుంది. అనుబంధ గ్రామాలుగా ఉన్న ఎన్నో గ్రామాలను ప్రభుత్వం కొత్త పంచాయతీలుగా ఏర్పాటు చేసింది. గిరిజన ఆవాసాల్లో 500 జనాభా కలిగిన గ్రామాలు పంచాయతీలుగా ఏర్పడటంతో ఆ గ్రామాల్లో కొత్త సర్పంచుల పాలన ప్రగతికి బాటలు వేయనుంది. ఎక్కడో విసిరేసినట్లుగా ఉండే ఈ ప్రాంతాలు అత్యధికంగా కొత్త పంచాయతీలుగా ఆవిర్భవించడంతో అక్కడి వారే సర్పంచులుగా ఎన్నికయ్యేందుకు అవకాశం ఏర్పడనుంది. ప్రభుత్వం సర్పంచు స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు చేసిన సంగతి తెలిసిందే. ఈ రిజర్వేషన్లలో ఉమ్మడి జిల్లాలోని 613 స్థానాలు ఎస్టీలకే రిజర్వు కావడం విశేషం. అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో మొత్తం 467 పంచాయతీలు ఉంటే.. అందులో 292 అంటే 62.5 శాతం స్థానాలు ఎస్టీలకు రిజర్వు కావడంతో.. ఆయా గ్రామాల్లో ఆ తెగలకు చెందిన వారే సర్పంచులుగా ఎన్నికయ్యే సువర్ణావకాశం దక్కనుంది. అదేమాదిరి అత్యధికంగా గోండు గూడాలు కలిగిన కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోనూ అత్యధిక స్థానాలు ఎస్టీలకే కేటాయించడం అక్కడి గ్రామాల్లో గిరిజనులకే తమ గ్రామాలపై వారికే అధికారం చేజిక్కనుంది. ఈ జిల్లాలో మొత్తం 334 పంచాయతీలు ఉండగా.. అందులో 192 పంచాయతీలు షెడ్యూల్‌తెగలకే సర్పంచి బెర్తులను ఖరారయ్యాయి. మొత్తం సర్పంచుల్లో సగానికి(57.48శాతం)పైగా గిరిజనులే పంచాయతీల్లో రాజ్యమేలనున్నారు. ఇక మంచిర్యాల, నిర్మల్ జిల్లాల్లో గిరిజన జనాభా అత్యల్పంగా ఉండటంతో.. ఆ మేరకు అక్కడి జిల్లాల్లో సర్పంచుల స్థానాలను రిజర్వు చేశారు. నిర్మల్ జిల్లాలో 100శాతం ఎస్టీ జనాభా ఉన్న 35 గ్రామ పంచాయతీలతో పాటు మైదాన ప్రాంతంలోనూ మరో 36 స్థానాలకు సర్పంచులుగా ఎన్నికయ్యే అవకాశం కల్పించేలా రిజర్వేషన్లు ఖరారు చేశారు. మంచిర్యాల జిల్లాలో షెడ్యూల్ ప్రాంతం కలిగిన 35 గ్రామపంచాయతీలను, పూర్తిగా ఎస్టీ జనాభా ఉన్న మరో మూడు పంచాయతీలను, ఇతర ప్రాంతాల్లో 20 గ్రామపంచాయతీలలో సర్పంచు స్థానాలకు ఎస్టీలకు కేటాయించారు. దీంతో ఉమ్మడి జిల్లాలోని నాలుగు జిల్లాల్లో మొత్తం 613 మంది గిరిజనులు సర్పంచులుగా బాధ్యతలు స్వీకరించనున్నారు. తమ ప్రజలకు తామే సేవ చేసే భాగ్యం దక్కించుకోనున్నారు. కొత్త పంచాయతీల ఆవిర్భావం... తాజాగా ఖరారు చేసిన రిజర్వేషన్లు గిరిజనుల్లో నూతనోత్సాహాన్ని నింపుతుండగా... ఆయా గ్రామాల్లో రాజకీయచైతన్యం కూడా పెల్లుబికనుంది. వెనకబాటు నుంచి బయటపడి అభివృద్ధికి తమ గ్రామాలను చిరునామాగా మార్చుకునే అవకాశం రాబోతోంది.

**స్వాతంత్ర్యం లభించినట్లయ్యింది**

**వినోద్, గిరిజన యువకుడు, కరన్‌వాడి**

ఏళ్లుగా రేషన్ సరకులు తెచ్చుకోవాలన్నా.. పింఛను డబ్బులుగానీ, ఇతర ధ్రువపత్రాలు కావాలంటే 3కి.మీ. దూరంలోని పంచాయతీ కేంద్రమైన కరంజి-టి వెళ్లాల్సి వచ్చేది. ఇపుడు మా గ్రామమే పంచాయతీగా ఆవిర్భవించింది. మా గ్రామస్తుడినే సర్పంచిగా ఎన్నుకోనున్నాం. ఓ రకంగా మాకు స్వాతంత్ర్యం లభించినంత సంతోషం కలుగుతోంది. మా గిరిజనులకే సర్పంచి స్థానం రిజర్వు కావడంతో మా మనిషి ఎన్నుకునే అవకాశం తొలిసారిగా దక్కనుండటం ఆనందంగా ఉంది.

# జనన, మరణం.. నమోదు సులభం




రాజోలి: పిల్లల చదువుకు, వివాహాలకు జనన ధ్రువపత్రాలు అవసరమవుతాయి.. కుటుంబ పెద్ద చనిపోతే ఆ కుటుంబానికి ఏదైనా ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూరాలంటే ఆ వ్యక్తి మరణ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరి అవుసరమవుతాయి. వీటి కోసం అధికారుల చుట్టూ తిరగకుండా కేంద్ర ప్రభుత్వం జనన, మరణాల నమోదు, ధ్రువీకరణకు ప్రత్యేకంగా అంతర్జాల, మొబైల్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. 'సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్స్' పేరుతో ఓ వెబ్‌సైట్, యాప్‌ను రూపొందించింది.

15 రోజుల్లోనే ధ్రువీకరణ పత్రం.. : జనన, మరణాల నమోదు కోసం పంచాయతీ, పురపాలికల కార్యాలయాలను 21 రోజుల్లోగా సంప్రదించి నమోదు చేయించుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు చేసి అధికారుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఇంటి నుంచే సొంతంగా తెలుగు, ఆంగ్ల భాషల్లో జనన, మరణాలు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దరఖాస్తు చేసిన 15 రోజుల్లో దరఖాస్తు దారులకు ధ్రువీకరణ పత్రాలు అధికారులు అందజేస్తారు. ఇంటి నుంచే పైసా ఖర్చు లేకుండా ధ్రువీకరణ పత్రాలు పొందవచ్చు.

వెబ్‌సైట్‌లో నమోదు ఇలా.. : జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే సంబంధిత వ్యక్తులు గూగుల్‌లో సీఆర్ఎస్ఓఆర్‌జిఐ.జీవోవీ.ఇన్ అనే వెబ్‌సైట్‌ను పరిశీలించాలి. ఇందులో లాగిన్ అయితే.. జనన, మరణాల నమోదు తెరపై కనిపిస్తుంది. కుడి వైపు ఉన్న యూజర్‌ఐడీ, పాస్‌వర్డ్ కింది భాగంలో 'జనరల్ పబ్లిక్ సైన్ అప్' క్లిక్ చేసి, అందులో పేరు ఊరు, చిరునామా, ఫోన్ నెంబర్, మెయిల్ ఐడీ నమోదు చేయాలి. తరువాత మన మెయిల్‌కు కొత్త యూజర్ ఐడీ, పాస్‌వర్డ్ వస్తుంది. దాని ద్వారా వెబ్‌సైట్‌లో లాగిన్ అయితే.. జనన, మరణాల ఐచ్ఛికాలలో అవసరమైన దానిని ఎంచుకోవాలి. తరువాత భాషను ఎంపిక చేసుకుంటే దరఖాస్తు ఫారం వస్తుంది. అందులో సూచించిన విధంగా పూర్తి వివరాలు నమోదు చేయాలి. నమోదు చేసిన 15 రోజుల్లో ఈ -మెయిల్‌కు ధ్రువీకరణ పత్రం వస్తుంది.

యాప్ ద్వారా నమోదు ఇలా.. : అంతర్జాల వెబ్‌సైట్‌తో పాటుగా కేంద్ర ప్రభుత్వం జనన, మరణాలకు చరవాణి యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. గూగుల్ ప్లేస్టోర్‌లో సీఆర్ఎస్‌వోఆర్‌జిఐ లేదా సీఆర్ఎస్ అని టైప్ చేసి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్ ప్రారంభించగానే జనన నమోదు (బర్త్ రిజిస్ట్రేషన్), మరణ నమోదు (డెత్ రిజిస్ట్రేషన్)తో పాటు దరఖాస్తు ఫారాల ప్రస్తుత పరిస్థితి (స్టేటస్) ఐచ్ఛికాలు కనిపిస్తాయి. వీటిలో అవసరమైన వాటిని ఎంపిక చేసుకొని దరఖాస్తు ఫారాన్ని పూర్తి చేయాలి. వీటిని సంబంధిత అధికారులు చూసి, విచారించి 15 రోజుల్లో అందజేస్తారు. ఇప్పటికే పట్టణాల్లో చదువుకున్న వారు అంతర్జాల నమోదుకు ప్రాధాన్యమిస్తున్నారు. గ్రామాల్లోని వారంతా అంతర్జాల నమోదు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# రాష్ట్ర విద్యా మహాసభలను విజయవంతం చేయండి: టిఎస్‌యూటీఎఫ్



వలిగొండ ప్రజా పాలన:- మండలంలోని అందరు ఉపాధ్యాయులు రాష్ట్ర విద్యా మహాసభలకు పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర మూడవ విద్య మహాసభలు ఈనెల 30వ తేదీ నుండి 1వ తేదీ వరకు మూడు రోజులు పాటు ఖమ్మం పట్టణంలో పెవిలియన్ గార్డెన్స్ నందు నిర్వహించబడును టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ పత్రికా ప్రకటనలో తెలిపారు అనంతరం రాష్ట్ర విద్యా మహాసభల గోడ పత్రికను విడుదల చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ వి జెడ్ పి ఎస్ ఎస్ వలిగొండ ప్రధానోపాధ్యాయులు ఎండి మహ్మద్ అలీ, జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి కందుల మల్లారెడ్డి,కె సైదా రెడ్డి,జే భిక్షపతి,అంబటి శ్రీనివాస్, గోపి,వెంకటేశ్వర్లు, ఉపేందర్,శ్రీనివాసాచార్యులు, స్వామి,లీలావతి, అరుంధతి, విజయనిర్మల,తదితరులు పాల్గొన్నారు.

